ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 04.11.2025 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్న ప్రపంచ స్థాయి సంస్థలకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

2. దేశంలో కృత్రిమ మేథ అంటే తెలంగాణా గుర్తుకొచ్చేలా ఆర్టిఫిషియల్ ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేసినట్టు ఐటి మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

3. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణకు రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రెండో విడత షెడ్యూల్ ప్రకటించారు.

4. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు అక్కడక్కడా తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

అమెజాన్- రేవంత్ రెడ్డి

రాష్ట్రంలో ప్రపంచ స్థాయి సంస్థల పెట్టుబడుల విషయంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ రోజు అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. . అనుమతులు సదుపాయాల కల్పనలో ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఏడబ్ల్యూఎస్ ఆన్ గోయింగ్ డేటా సెంటర్లు , వాటి విస్తరణపై ఈ సందర్భంగా చర్చించారు.

DESK

భేటీ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం ఈ ఉదయం సమావేశమయ్యింది. డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్ లో తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్( GCC)ని హైదరాబాద్ లో ప్రారంభిస్తున్నట్లు జర్మనీ బృందం ముఖ్యమంత్రికి వివరించింది. ఇక్కడ తమ GCC ఏర్పాటుతో వచ్చే రెండేళ్లలో ఐటీ రంగంలో వెయ్యి మందికి ఉద్యోగ , ఉపాధి అవకాశాలు ఇస్తామని వారు తెలియజేశారు. GCC ఏర్పాటుకు హైదరాబాద్ ను ఎంచుకున్నందుకు జర్మనీ బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి వారితో మాట్లాడుతూ.. హైదరాబాద్ లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని , ఇందుకు ప్రజాప్రభుత్వం పూర్తి

మద్దతుగా నిలిచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. అలాగే రాష్ట్ర రాజధానిని ఇన్నోవేషన్ హబ్ గా తయారు చేసేందుకు సహకరించాలని జర్మనీ బృందాన్ని కోరారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో డ్యుయిష్ బోర్స్ ప్రతినిధులు అమిత దేశాయ్ , డాక్టర్ క్రిస్టోఫ్ బోమ్ తదితరులు ఉన్నారు.

PN

శ్రీధర్ బాబు

ద్వైపాక్షిక సహకారం ద్వారా నైపుణ్యాలను పరస్పరం పంచుకుని ఉమ్మడి గా పురోగతి వైపు పయనిద్దామని రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు క్యూబా బృందానికి పిలుపునిచ్చారు. ‘తెలంగాణ – క్యూబా’ మధ్య సత్సంబంధాలను పెంపొందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్సన్ అగులేరా , ఫస్ట్ సెక్రటరీ మిక్కీ డియాజ్ పెరెజ్ తో ఆయన ఈరోజు సచివాలయంలో భేటీ అయ్యారు. బయో టెక్నాలజీ, ఫార్మా, హెల్త్ కేర్, ఐటీ, ఏఐ, ఇన్నోవేషన్, అగ్రికల్చర్ తదితర అంశాల్లో ద్వైపాక్షిక సహకారం, నైపుణ్య మార్పిడికి గల అవకాశాల గురించి చర్చించారు. టీ-హబ్, టీ-వర్క్స్, వీ-హబ్ ద్వారా క్యూబా స్టార్టప్ లకు మార్గనిర్దేశం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఏఐ ఆధారిత డయాగ్నోస్టిక్స్ , ఫార్మా రీసెర్చ్, పబ్లిక్ హెల్త్ డేటా తదితర అంశాల్లో సహకారం అందిస్తామన్నారు.

PN

శ్రీధర్ బాబు -AI:

దేశంలో కృత్రిమ మేధ అంటే మొట్ట మొదటగా తెలంగాణా గుర్తుకొచ్చేలా విస్తృత ఎకోసిస్టంను రూపొందిస్తున్నట్లు ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. కృత్రిమ మేధస్సు రంగంలో కొత్త ఆవిష్కరణలకు వేదికగా రాష్ట్రాన్ని తయారు చేసేందుకు తెలంగాణా ఆర్టిఫిషియల్ ఇన్నోవేషన్ హబ్ ( TAIH)ను ఏర్పాటు చేసినట్టు ఆయన వెల్లడించారు. 2035 నాటికి ప్రపంచంలోని 20 అతి పెద్ద ఏఐ హబ్ లలో తెలంగాణాకు స్థానం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యత్ అంతా కృత్రిమ మేధ స్సుదే అని, దానికి అనుగుణంగా ఏఐలో పరిశోధన , ఆవిష్కరణల గమ్యస్థానంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

PN

ఆది కర్మయోగి అభియాన్

ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని 49 గిరిజన గ్రామాలను కేంద్ర ప్రభుత్వం ఆది కర్మయోగి అభియాన్ పథకానికి ఎంపిక చేసింది. దీంతో ఆయా గ్రామాల్లో మాస్టర్ ట్రైనర్లు .. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా మాస్టర్ ట్రైనర్ కొండా చెంచయ్య ఆకాశవాణితో మాట్లాడుతూ..

SOUND BITE

బీజేపీ ఎంపీ లక్ష్మణ్

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25 వరకు నిర్వహిస్తున్న 'ఏక్తా మార్చ్'లో చురుగ్గా పాల్గొనాలని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ యువతకు పిలుపునిచ్చారు. హైదరాబాద్ కవాడిగూడలోని సీజీఓ టవర్స్ లో ఏక్తా మార్చ్ కు సంబంధించిన పాదయాత్ర పోస్టర్‌ను డాక్టర్ లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ.. పూర్వపు హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ పటేల్ కీలక పాత్రను పోషించారన్నారు. అందువల్ల తెలంగాణకు సర్దార్ పటేల్‌తో ఒక ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్నారు.

BITE

PIB,MSL

ఎమ్మెల్యే అనర్హత పిటిషన్

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రెండో విడత షెడ్యూల్ ప్రకటించారు. తమ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్‌లో చేరినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పది మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా

ప్రకటించాలంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణలో భాగంగా... సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేల విచారణ పూర్తిచేశారు. స్పీకర్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 6 నుంచి మరో నలుగురు ఎమ్మెల్యేలపై విచారణ మొదలవుతుంది. 6వ తేదీన తెల్లం వెంకట్రావు, డాక్టర్ సంజయ్ , 7వ తేదీన పోచారం శ్రీనివాస్ రెడ్డి , అరికెపూడి గాంధీ విచారణకు హాజరవుతారు. 12, 13 తేదీల్లో ఈ నలుగురు ఎమ్మెల్యేల పిటిషన్లపై రెండోసారి విచారణ కొనసాగుతుంది. కాగా, గత నెల 31తో సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగియడంతో , అంతర్జాతీయ సదస్సులున్నందున విచారణకు మరో రెండు నెలల గడువు ఇవ్వాలని స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టును కోరింది.

HYD –PTC

జూపల్లి

పోటీ పరీక్షల్లో ప్రావీణ్యం కనబరిచి ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు శిక్షణలో రాటుతేలాలని, ఎక్సైజ్ చట్టంపై పట్టు సాధించాలని ప్రొహిబిషన్ , ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. గ్రూప్-1 ద్వారా ఎంపికైన ఏఈఎస్‌లు, గ్రూప్-2 ద్వారా ఎంపికైన 84 మంది ఎస్సైలకు ఈరోజు ఎక్సైజ్

అకాడమీలో శిక్షణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డ్రగ్స్ గంజాయి  వంటి వాటిని అరికట్టడంలో ఎక్సైజ్ సిబ్బంది కీలక పాత్ర పోషించాలన్నారు. శిక్షణలో ప్రతిభ కనబరచిన వారిని గుర్తించి యాక్సలరీ ప్రమోషన్లు అందజేస్తామని మంత్రి వెల్లడించారు.

PN

శాఖలు:

రాష్ట్ర మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన మహమ్మద్ అజారుద్దీన్ కు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్, మైనారిటీ సంక్షేమ శాఖలను గవర్నర్ కేటాయించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి  K రామకృష్ణారావు ఒక జీవో జారీ చేశారు. పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖ ఇంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  వద్ద ఉండగా.. మైనార్టీ సంక్షేమ శాఖ మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దగ్గర ఉంది.

MSL

రాజన్న సిరిసిల్ల కలెక్టర్

దివ్యాంగులపై వివక్ష  చూపించవద్దని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు.   ఇల్లంతకుంట రైతు వేదికలో   అలింకో, ఏడీఐపీ, ఆర్వీపై ఆద్వర్యంలో దివ్యాంగులు , వృద్ధులకు సహాయ ఉపకరణాల పంపిణీకి నిర్వహిస్తున్న శిబిరాన్ని పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..

BITE

పి టి సి, రాజన్న సిరిసిల్ల జిల్లా

వాతావరణం

ఈరోజు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. నాగర్ కర్నూలు జిల్లాలో అత్యధికంగా 6 సెంటీమీటర్లు, మహబూబ్ నగర్, వికారాబాద్ జిల్లాలో 4 సెంటీమీటర్లు, సిద్ధిపేట, భద్రాద్రి కొత్తగూడెం, నారాయణపేట, రాజన్నసిరిసిల్ల జిల్లాల్లో మూడు సెంటీమీటర్లు చొప్పున వర్షపాతం నమోదైనట్లు ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా వచ్చే మూడు రోజులు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈరోజు 20 జిల్లాలకు పసుపురంగు హెచ్చరిక జారీ చేసింది.

PN